# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 8-12-2023 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No.L1/HQ/SD/258/2021-2023 సంపుటి :30 సంచిక:102 పేజీలు 6 వెల: రూ.1/-


## రేవంత్ రెడ్డికి ప్రధాని నరేంద్ర మోడీ శుభాకాంక్షలు

**– రాష్ట్ర ప్రగతికి, పౌరుల సంక్షేమానికి అన్ని విధాలా తోడ్పాటు అందిస్తానని హామీ**

న్యూఢిల్లీ డిసెంబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: తెలంగాణ ముఖ్యమంత్రిగా ఇవాళ రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ ఆయనకు కంగ్రాట్స్ తెలిపారు. రాష్ట్ర ప్రగతికి, పౌరుల సంక్షేమానికి అన్ని విధాలా తోడ్పాటు అందిస్తానని హామీ ఇస్తున్నట్లు ప్రధాని తన ట్వీట్‌లో తెలిపారు. ఎల్బీ స్టేడియంలో జరిగిన ప్రమాణస్వీకారోత్సవానికి హిమాచల్, కర్నాటక సీఎంలు, పార్టీ సీనియర్ నేతలు హాజరయ్యారు.

## ప్రభుత్వం కీలక పదవుల్లో మార్పులు

**–ఇంటెలిజెన్స్ ఐజీగా శివధర్ రెడ్డి.. సీఎం ముఖ్య కార్యదర్శిగా శేషాద్రి**

హైదరాబాద్ డిసెంబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ): తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. వెనువెంటనే ప్రభుత్వంలోనే కీలక పదవుల్లో మార్పులకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారు. ఇంటెలిజెన్స్ ఐజీగా శివధర్ రెడ్డి, సీఎం ముఖ్య కార్యదర్శిగా శేషాద్రిని నియమించారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు.





# ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం..

హైదరాబాద్, డిసెంబర్ 7: తెలంగాణ రెండో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో రేవంత్‌తో గవర్నర్ తమిళిసై ప్రమాణం చేయించారు. అనంతరం పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు జూబ్లీహిల్స్ పెద్దమ్మతల్లి గుడికి కుటుంబ సమేతంగా వెళ్లిన రేవంత్ రెడ్డి.. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎల్బీ స్టేడియానికి చేరుకున్నారు. మర్గమధ్యలో గన్‌పార్క్ వద్ద అమరవీరుల స్తూపానికి నివాళులర్పించారు.

ఉప ముఖ్యమంత్రిగా మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క ప్రమాణం చేశారు. మంత్రులుగా ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి సుధాకర్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క, దామోదర రాజనర్సింహా, సుదర్శన్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు చేత మంత్రులుగా గవర్నర్ ప్రమాణం చేశారు.

ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ సీనియర్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక వాద్రా, హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి సుక్వింధర్ సుఖు, తాజా మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపీ రవి గుప్తా, ప్రభుత్వ ఉన్నతాధికారులు హాజరయ్యారు.





డిప్యూటీ సీఎంగా భట్టి విక్రమార్క ప్రమాణ స్వీకారం



## తెలంగాణ మంత్రులుగా ప్రమాణం చేసింది వీరే..

హైదరాబాద్, డిసెంబర్ 7:తెలంగాణ రెండో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. డిప్యూటీ సీఎంగా మల్లు భట్టి విక్రమార్క ప్రమాణం చేశారు. వీరితో పాటు 10 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ వీరి చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఎల్‌బీ స్టేడియంలో జరిగిన ఈ ప్రమాణస్వీకార కార్యక్రమానికి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్విందర్ సింగ్ సుఖుతో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

### మంత్రులుగా ప్రమాణం చేసింది వీరే..

ఉత్తమ్ కుమార్ రెడ్డి
దామోదర రాజనర్సింహ
కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
దుద్దిళ్ల శ్రీధర్ బాబు
పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
పొన్నం ప్రభాకర్
కొండా సురేఖ





ధనసరి అనసూయ(సీతక్క)
తుమ్మల నాగేశ్వర్ రావు
జూపల్లి కృష్ణారావు



## మాటిచ్చి ఉద్యోగమిచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, డిసెంబర్ 7:తెలంగాణ కాంగ్రెస్ పాలనలో తొలి ఉద్యోగం రజినీ అనే యువతికి దక్కింది. తెలంగాణ సీఎంగా రేవంత్‌రెడ్డి రెండో సంతకం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే.. తొలి ఉద్యోగం రజినీకి ఇస్తాం అని స్వయంగా ప్రకటన చేసిన రేవంత్ రెడ్డి.. సీఎంగా ప్రమాణం చేయగానే రజినీకి ఉద్యోగ నియామక పత్రంపై సంతాకం చేశారు.

నాంపల్లికి చెందిన రజిని అనే ఓ దివ్యాంగురాలు గాంధీభవన్‌కు వెళ్లి రేవంత్‌డ్డిని కలిశారు. రజిని రెండేళ్ల క్రితం పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకుని ఉద్యోగం కోసం వెతుకుతోంది. పీజీ చేసిన తనకు ఇటు ప్రభుత్వంలోనూ అటు ప్రైవేటులోనూ ఉద్యోగం రావట్లేదని తన బాధను టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డికి చెప్పింది. అప్పుడు రేవంత్ రెడ్డి "కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మొదటి ఉద్యోగం నీకే ఇస్తాం. డిసెంబర్ 9న ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ సీఎం ప్రమాణ స్వీకార సభ ఉంటుంది. ఆ సభకు మల్లిఖార్జున ఖర్గే, సోనియా గాంధీ వస్తారు. ఆ సభలోనే మొదటి ఉద్యోగం నీకేనమ్మా. ఇది నా గ్యారెంటీ" అంటూ రేవంత్ ఆమెకు హామీనిచ్చారు. ఆ హామిని సీఎంగా ప్రమాణం చేసిన అనంతరం రెండో సంతకం చేసి ఆమెకు ఉద్యోగం కల్పించాడు.

## ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగుతుంది

**– టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి**

హైదరాబాద్ డిసెంబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్ : ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణలో పాలన సాగుతుందని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి వ్యాఖ్యానించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో గురువారం నాడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు 11 మంది మంత్రులు ప్రమాణ స్వీకార చేసిన విషయం తెలిసిందే. అయితే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మల్లు రవి గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ... "తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడింది... తెలంగాణ సంకెళ్లు తెగిపోయాయి. తెలంగాణ ప్రజలకు మరోసారి స్వాతంత్ర్యం వచ్చినట్టు అయింది. ప్రజలు కోరుకున్న తెలంగాణ మళ్లీ వచ్చింది. తొలి సంతకం ఆరు గ్యారంటీల మీద చేసి, తొలి ఉద్యోగం ఇచ్చి, ప్రగతి భవన్‌ను జ్యోతిరావు పూలే ప్రజా భవన్‌గా మార్చి, ప్రజా దర్బార్‌కి శ్రీకారం చుట్టడంతో తెలంగాణలో తొలి రోజే ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. ప్రమాణ స్వీకార కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. ఏఐసీసీ అగ్రనేతలు సోనియా గాంధీ, మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తదితర నేతలు వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం హర్షణీయం" అని మల్లు రవి తెలిపారు.

### నేటి కందం– నేటికీ అందం

ఒద్దికగ ప్రజల గొలువగ
ముద్దుగ దేశమున రాష్ట్రముల పాలింపన్
ఇద్దరు స్త్రీ లీదినమున
గద్దియ నెక్కంగ నేను కైమోడ్పిడెదన్ ?

(8-12-03 న ఇద్దరు మహిళాముఖ్యమంత్రులు ఒకేరోజు ప్రమాణం చేశారు)



–రాధశ్రీ
సెల్:9494481210

## ఏపీ, తమిళనాడుకు రెండో ఇన్‌స్టాల్మెంట్ నిధులు రిలీజ్: అమిత్ షా

న్యూఢిల్లీ, డిసెంబర్ 7: మిగ్‌జాం తుఫాన్ వల్ల తమిళనాడు, ఏపీలో వర్షాలు కురిసిన విషయం తెలిసిందే. ఆ రెండు రాష్ట్రాల్లో భారీ స్థాయిలో నష్టం జరిగింది. పంట పొలాల్లోకి నీరు చేరడంతో నష్టం భారీగా ఉండే అవకాశాలు ఉన్నాయి. ఎస్డీఆర్ఎఫ్ నిధులను రెండు రాష్ట్రాలకు విడుదల చేయాలని కేంద్ర హోంశాఖను ప్రధాని మోదీ ఆదేశించినట్లు ఇవాళ కేంద్ర మంత్రి అమిత్ షా తెలిపారు.

ఆయన తన ట్విట్టర్‌లో ఈ విషయాన్ని వెల్లడించారు. ఎస్డీఆర్ఎఫ్ నిధుల్లో ఏపీకి 493 కోట్లు, ఏపీలో 450 కోట్లు రిలీజ్ ఆయన తన ట్వీట్‌లో చెప్పారు. రెండు రాష్ట్రాలకిప్పటికే తొలి ఇన్‌స్టాల్మెంట్‌ను రిలీజ్ చేసినట్లు వెల్లడించారు.

# పోరాటాలతో త్యాగాల పునాది మీద ఏర్పడిన తెలంగాణ

**–అమరవీరుల ఆకాంక్షను నెరవేరుస్తాం**
**–తెలంగాణ సమగ్రాభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం**
**– ప్రగతిభవన్ చుట్టూ ఉన్న కంచెలు బద్దలు కొట్టాము**
**–తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పాటు చేస్తాం**
**–శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రజాభవన్‌లో ప్రజా దర్బార్**
**–మేము పాలకులం కాదు.. ప్రజా సేవకులం**
**–కార్యకర్తలను గుండెల్లో పెట్టి చూసుకుంటా"**
**–ముఖ్యమంత్రిగా తన తొలి ప్రసంగంలో రేవంత్ రెడ్డి**

హైదరాబాద్ డిసెంబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):: ప్రగతిభవన్ చుట్టూ ఉన్న కంచెలు బద్దలు కొట్టామని.. ఇకపై అందరూ ప్రగతిభవన్‌కు రావచ్చు అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన తొలి ప్రసంగంలో తెలిపారు. గురువారం ఎల్బీస్టేడియంలో ప్రమాణస్వీకార మహోత్సవం అంగరంగవైభవంగా జరిగింది. తెలంగాణ నూతన ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. రేవంత్‌తో పాటు 11 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం ముఖ్యమంత్రిగా రేవంత్ తొలిసారి ప్రసంగించారు. "పోరాటాలతో ఏర్పడ్డ రాష్ట్రం తెలంగాణ. త్యాగాల పునాది మీద తెలంగాణ ఏర్పడింది. తెలంగాణ సమగ్రాభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం. ప్రజా ప్రభుత్వం ఏర్పాటులో కృషి చేసిన అందరికీ ధన్యవాదాలు. అమరవీరుల ఆకాంక్షను నెరవేరుస్తాం. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పాటు చేస్తాం. ప్రగతిభవన్ చుట్టూ ఉన్న ఇనుప కంచెను బద్దలు కొట్టాం. ప్రగతిభవన్‌కు ఇక అందరూ వెళ్లొచ్చు. తెలంగాణ ప్రజలు నా మీద ఉంచిన నమ్మకాన్ని నిలబెడతా. రేపు (శుక్రవారం) ఉదయం 10 గంటలకు ప్రజాభవన్‌లో ప్రజా దర్బార్ నిర్వహిస్తాం. మేము పాలకులం కాదు.. ప్రజా సేవకులం. ప్రతీ కార్యకర్త కష్టాన్ని గుర్తు పెట్టుకుంటా. కార్యకర్తలను గుండెల్లో పెట్టి చూసుకుంటా" అంటూ హామీ ఇస్తూ.. జై కాంగ్రెస్, జై జై సోనియమ్మ అంటూ ముఖ్యమంత్రి రేవంత్ తన ప్రసంగాన్ని ముగించారు. కాగా.. ఎల్బీస్టేడియంలో జరిగిన ఈ ప్రమాణస్వీకార మహోత్సవానికి ఏఐసీసీ అగ్రనేతలు హాజరయ్యారు.

## తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్

హైదరాబాద్ డిసెంబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్ నియమితులయ్యారు. గడ్డం ప్రసాద్‌ను స్పీకర్‌గా నియమిస్తూ కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయం తీసుకుంది. కాసేపటి క్రితమే కాంగ్రెస్ పార్టీ ఈ మేరకు ప్రకటనను విడుదల చేసింది. దీంతో తెలంగాణ అసెంబ్లీ మూడో స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ బాధ్యతలు నిర్వహించనున్నారు. వికారాబాద్ నుంచి కాంగ్రెస్ ఎమ్మె

# ఆరు గ్యారెంటీలపై సీఎం రేవంత్ రెడ్డి తొలి సంతకం

హైదరాబాద్, డిసెంబర్ 7:తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనుముల రేవంత్ రెడ్డి తొలి సంతకం ఆరు గ్యారెంటీలపై చేశారు. రు గ్యారెంటీల ఫైలుపై సంతకం చేసిన అనంతరం రెండో సంతకం దివ్యాంగురాలు రజిని నియామక పత్రంపై రెండో సంతకం చేశారు. ఎల్బీనగర్ లో నిర్వహించిన సభలో ముందుగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం తొలి సంతకం ఆరు గ్యారెంటీలపైనే చేశారు.

### కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు.

**మహాలక్ష్మి పథకం..**

మహిళకు ప్రతి నెలా రూ. 2500 తోపాటు.. రూ. 500 కే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించేలా దీనిని రూపొందించారు.

**రైతు భరోసా..**

ముఖ్యంగా రైతులకు లబ్ధి చేకూర్చేందుకు రైతులు, కౌలు రైతులకు ప్రతి ఏటా రూ. 15,000, వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ. 12,000 తమ ఖాతాల్లో జమ చేసేలా గ్యారెంటీని ఏర్పాటు చేసింది. దీంతో పాటూ వరి పంటకు రూ. 500 బోనస్ ఇస్తామని ప్రకటించింది.

**గృహజ్యోతి పథకం..**

తెలంగాణ కోసం పోరాడిన వారికి 200 గజాల ఇంటి స్థలం ఇస్తామన్నారు. అలాగే 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చారు.

**ఇందిరమ్మ ఇళ్ల పథకం..**

ఇళ్లు నిర్మించుకుంటామనే ప్రతి పేదవాడికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం చేయనున్నట్లు తెలిపారు.

**యువ వికాసం..**

యువతీ, యువకులను ఆకర్షించే ప్రయత్నం చేశారు. విద్యార్థులకు రూ. 5 లక్షలతో విద్యా భరోసా కార్డు అందజేస్తామన్నారు. దీని ద్వారా కళాశాల విద్య పూర్తి చేసిన యువతకు రూ. 5 లక్షలు ఇస్తామని ప్రకటించారు.

యువ వికాసం కింద విద్యార్థులకు కోచింగ్ ఫీజులు చెల్లించనున్నారు. అదే విధంగా నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు ప్రణాళికలు రచిస్తామన్నారు. ఈ ఆరు గ్యారెంటీలపై సీఎం రేవంత్ రెడ్డి తొలి సంతకం చేశారు.

## కొత్త మంత్రులు ...వారి శాఖలు

హైదరాబాద్ డిసెంబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే ఆయనతో పాటూ 11మంది మంత్రులు కూడా ప్రమాణం చేశారు. మంత్రులందరికీ సీఎం రేవంత్ రెడ్డి.. శాఖాలను కేటాయించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డికి హోమ్ శాఖ కేటాయించారు. అలాగే మల్లు బట్టి విక్రమార్కకు రెవెన్యూ, కోమటిరెడ్డి వెంటకరెడ్డికి పురపాలక శాఖ, తుమ్మల నాగేశ్వరరావుకు రోడ్లు, భవనాలు, పొంగులేటి శ్రీనివాస రెడ్డికి ఇరిగేషన్ శాఖ, శ్రీధర్ బాబుకు ఆర్థిక శాఖ, సీతక్కకు గిరిజన సంక్షేమ శాఖ, జూపల్లి కృష్ణారావుకు పౌరసరఫాల శాఖ, పొన్నం ప్రభాకర్‌కు బీసీ సంక్షేమ శాఖ, కొండా సురేఖకు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, దామోదర రాజనర్సింహకు ఆరోగ్య శాఖను కేటాయించారు. ఇదిలావుండగా.. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలపై తొలి సంతకం చేశారు. రెండవ సంతకం దివ్యాంగురాలు రజనీ ఉద్యోగ నియామక పత్రంపై చేశారు.



# దయ, సేవ, కరుణలే గౌతమ బుద్ధుడి బోధనలు

## (08 డిసెంబర్ "బోధి దినోత్సవం" సందర్భంగా)

ప్రపంచంలోకి అతి ముఖ్యమైన ఐదు మతాల్లో బౌద్ధ మతం ఒక్కటి. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 50 కోట్ల బౌద్ధ మతస్థులు ఉన్నారు. 2,500 ఏండ్ల క్రితం గౌతమ బుద్ధుడు బౌద్ధమతాన్ని స్థాపించడం జరిగింది. సిద్ధార్థ గౌతమ(శాక్యముని) 49 రోజులపాటు బోధి వృక్షం కింద కూర్చొని ధ్యానం చేసి జ్ఞానోదయం పొందిన రోజుగా 08 డిసెంబర్‌కు ప్రాధాన్యం ఉన్నది. ప్రపంచవ్యాప్తంగా బౌద్ధ మతస్థులు 'బోధి దినోత్సవాన్ని' ఘనమైన పర్వదినంగా పాటించడం అనాదిగా వస్తున్నది. బోధి దినం సందర్భంగా బౌద్ధులు ధ్యానం, మత గ్రంథాలను పఠించడం, ధర్మ పఠనం, సూత్రాల పాడడం, జంతు కరుణను చూపడం, ప్రత్యేక వంటలను తయారు చేసుకోవడం, బోధి మొక్కలను నాటడం, బోధి వృక్షాలను రంగు రంగుల దీపాలతో అలంకరించడం, బుద్ధుడి విగ్రహాలను పూజించడం, 30 రోజుల పాటు దీపాలను వెలిగించడం లాంటి ఆచారాలను పాటిస్తారు. ఈ పర్వదినం వేదికగా పిల్లలకు మానవీయ విలువలు, సద్గుణాల పట్ల అవగాహన కల్పిస్తారు.

### జ్ఞానోదయం పొందిన గౌతమ బుద్ధుడు:

సంపన్న కుటుంబంలో జన్మించి, అత్యంత ఐశ్వర్య సుఖ జీవనం గడిపిన సిద్ధార్థుడు తన 29వ ఏట ఆత్మ విమర్శ చేసుకుంటూ, సుఖ సౌకర్యాలను త్యాగం చేసి, జీవిత పరమార్థ అన్వేషణలో 6 ఏండ్లు మునిగి పోయి, తన 35వ ఏట ఉత్తర భారతంలో బోధ గయలోని బోధి (పీపల్) వృక్షం కింద ధ్యానం చేయడం ప్రారంభిస్తారు. బాధలకు మూలాన్ని కనుగొనేందుకు 49 రోజుల ధ్యానం తరువాత 08 డిసెంబరున జ్ఞానోదయం పొంది గౌతమ బుద్ధుడిగా అవతరిస్తారు.

గౌతమ బుద్ధుడి బోధనల్లో దుఃఖ(అసంతృప్తి), సముదయ(ఉదయించడం), నిరోధ(విరమణ), మగ్గ(మార్గం) అనే నాలుగు విలువైన సూత్రాలను బోధించాడు. జపాన్‌లో 34 శాతం జనాభా బౌద్ధ మతాన్ని పాటిస్తూ ఈ బోధి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. ప్రశాంత, సంతృప్తికర జీవితాన్ని గడపడానికి సహాయ పడే బోధనలకు గౌతమ బుద్ధుడు ప్రఖ్యాతిగాంచాడు.

దేవుడు, దేవతలను గుర్తించకుండా ఆధ్యాత్మిక జ్ఞానోదయంపై దృష్టి పెట్టడం బౌద్ధ మత ప్రత్యేకతగా అర్థం చేసుకోవాలి. బోధి వృక్ష ఆకులు హృదయాకారంలో ఉంటూ శాంతి, ఆనందాలను అలవర్చుకొమ్మంటున్నాయని పేర్కొనబడింది.

### గౌతమ బుద్ధుడి బోధనలు:

మానవత్వాన్ని పునరుద్ధరించే అంశాలుగా దయగల మాటలు, సేవలు, కరుణ అనబడే గుణాలను గౌతమ బుద్ధుడు బోధించాడు. మనల్ని మనం మాత్రమే రక్షించుకోవాలని, నాలుక పదునైన కత్తి లాంటిదని, వేయి యుద్ధాలు గెలవడం కన్న నిన్ను నువ్వు జయించడం మేలని గౌతమ బుద్ధుడు బోధించాడు. ప్రేమ ద్వారానే ద్వేషం ఆగిపోతుందని, ఆరోగ్యం గొప్ప బహుమతి అని, సంతృప్తి గొప్ప సంపదని పేర్కొనబడింది. గతం చరిత్రలో కలిసి పోయింది, భవిష్యత్తు ఇంకా రాలేదు, వర్తమాన క్షణాలు మన చేతిలో ఉన్నాయని బుద్ధుడి బోధనలుగా తెలుసుకోవాలి. బుద్ధుడి బోధనలను అర్థం చేసుకొని జీవితాన్ని శాంతి, ఆనందమయం చేసుకోవాలని ప్రపంచ మానవాళిని కోరుకుందాం, మానవీయతను పంచుతూ ముందుకు సాగుదాం.



– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

# ఎన్నికల అధికారులు, పోలీసులకు శిక్షణ




అమరావతి, డిసెంబర్ 7: రాబోయే సాధారణ ఎన్నికలు 2024న జరిగే సందర్భంగా ముందస్తుగా సెక్టార్ ఆఫీసర్లు, సెక్టార్ పోలీస్ ఆఫీసర్ల శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు గురువారం ప్రారంభించారు.

పుట్టపర్తి మండలం బ్రాహ్మణపల్లి వద్ద ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ప్రారంభించిన శిక్షణ కార్యక్రమం ఒకరోజు ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ చేతన్, డీఆర్ఓ కొండయ్య, అదనపు ఎస్పీ విష్ణు, ఆర్డీవోలు భాగ్యలక్ష్మి, సన్నీ వంశీకృష్ణ, పలువురు రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## వరదలో కొట్టుకుపోయిన ఇద్దరి మృతదేహాల వెలికితీత

అమరావతి, డిసెంబర్ 7:మైచాంగ్ తుఫాను కారణంగా తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిసాయి. దీంతో జన జీవనం అస్తవ్యస్తంగా మారింది. కరెంట్ లేక, తాగు నీరు దొరక్క ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. కాగా ఈ తుఫాను కారణంగా పలు చోట్ల వరదలు ముంచెత్తాయి. ఈ వరదల కారణంగా పలు చోట్ల ప్రజలు పర్ ప్రాణాలను కోల్పోయారు. ఈ వరద తాకిడి ఆంధ్రప్రదేశ్ లోని అల్లూరి సీతారామరాజు జిల్లాకు కూడా తాకింది. ఈ నేపథ్యంలో ముగ్గురు వ్యక్తులు ప్రాణాలను కోల్పోయారు. వివరాల్లోకి వెళ్తే. అల్లూరి సీతారామరాజు జిల్లా లోని.. అనంరి మండలంలోని.. లవ్వ గడ్డలో తుఫాను కారణంగా వరద విలయ తాండవం చేసింది. ఈ నేపథ్యంలో ముగ్గురు గిరిజనులు సమీపంలోని గోస్తినీ నదిలో కొట్టుకుపోయారు. కాగా స్థానికుల నుండి సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటీన ఘటన స్థలానికి చేరుకున్నారు.

# భారతదేశం యొక్క లాజిస్టిక్స్ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి చేపట్టిన కార్యక్రమాలు మరియు సంస్కరణల మెరుగు

న్యూఢిల్లీ, డిసెంబర్ 7:ప్రపంచ బ్యాంకు బృందానికి భారతదేశం యొక్క లాజిస్టిక్స్ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి కొనసాగుతున్న మరియు రాబోయే కార్యక్రమాలు మరియు సంస్కరణలను ప్రదర్శించడానికి ఒక సమావేశం పరిశ్రమ మరియు అంతర్గత వాణిజ్య ప్రమోషన్ విభాగం శ్రీమతి సుమితా దావ్రా అధ్యక్షతన ప్రత్యేక కార్యదర్శి (లాజిస్టిక్స్) అధ్యక్షతన జరిగింది. నిన్న ఢిల్లీ. లాజిస్టిక్స్ పెర్ఫార్మెన్స్ ఇండెక్స్ యొక్క నోడల్ అధికారులు ల్యాండ్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఓ/నీ సివిల్ ఏవియేషన్, ఓ/నీ రైల్వేస్, ఓ/నీ పోర్ట్స్, షిప్పింగ్ మరియు వాటర్‌వేస్, ఓ/నీ సివిల్‌తో సహా అంకితభావంతో ఉన్నారు. ఏవియేషన్ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ పరోక్ష పన్నులు మరియు కస్టమ్స్ మరియు నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మరియు ప్రపంచ బ్యాంకు సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు.

ప్రత్యేక కార్యదర్శి (లాజిస్టిక్స్) DPIIT వివిధ మంత్రిత్వ శాఖలు/డిపార్ట్‌మెంట్‌ల ద్వారా లక్షిత కార్యాచరణ ప్రణాళికను పంచుకున్నారని మరియు దేశం యొక్క లాజిస్టిక్స్ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి పెద్ద డేటాను రూపొందించబడుతుందని హైలైట్ చేశారు. ఈ ప్రయత్నాలు ప్రపంచ బ్యాంక్ LPIలో భారతదేశం యొక్క ర్యాంకింగ్‌ను మెరుగుపరుస్తాయి.

సమావేశంలో, DPIIT భారతదేశం యొక్క లాజిస్టిక్స్ సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడే భారతీయ మంత్రిత్వ శాఖలు/విభాగాలు అనుసరించిన ఉత్తమ పద్ధతులను ప్రదర్శించింది. చేపట్టిన కొన్ని సంస్కరణలు/కార్యక్రమాలు క్రింద సంగ్రహించబడ్డాయి.

LPAI కార్యకలాపాలను డిజిటలైజ్ చేయడానికి మరియు ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్‌ల వద్ద అన్ని వాటాదారుల మధ్య సురక్షితమైన ఎలక్ట్రానిక్ సమాచార ప్రవాహాన్ని సులభతరం చేయడానికి ల్యాండ్ పోర్ట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ని అమలు చేసింది మరియు ఆటోమేటెడ్ ఎంట్రీ మరియు ఎగ్జిట్ (ల్యాండ్ పోర్ట్ పెట్రాపోల్) కోసం స్మార్ట్ గేట్‌ను కూడా అమలు చేసింది. ఎగుమతి విడుదల సమయాన్ని 101 గంటల నుండి 22 గంటలకు తగ్గించే NTFAP లక్ష్యాన్ని చేరుకోవడంలో వారు విజయవంతమయ్యారు, అయితే ల్యాండ్ పోర్ట్‌ల కోసం సగటు దిగుమతి విడుదల సమయం 17 గంటలు.

# మిల్లెట్ సాగు మరియు ఆయుర్వేద రంగాలలో సురినామ్ చేస్తున్న కృషిని శ్రీ తోమర్ ప్రశంస



న్యూఢిల్లీ, డిసెంబర్ 7:కేంద్ర వ్యవసాయం మరియు రైతుల సంక్షేమ శాఖ మంత్రి శ్రీ నరేంద్ర సింగ్ తోమర్ ఈరోజు న్యూఢిల్లీలో విదేశాంగ వ్యవహారాలు, అంతర్జాతీయ వ్యాపారం మరియు సురినామ్ అంతర్జాతీయ వ్యాపారం మరియు అంతర్జాతీయ సహకార మంత్రి అల్బర్ట్ ఆర్. రామ్‌దిన్‌తో సమావేశమయ్యారు. ప్రారంభంలో, వ్యవసాయం మరియు రైతుల సంక్షేమ మంత్రి విదేశీ వ్యవహారాల మంత్రి, అంతర్జాతీయ వ్యాపారం మరియు అంతర్జాతీయ సహకార మంత్రి మరియు వారితో పాటు వచ్చిన ప్రతినిధి బృందానికి సాదర స్వాగతం పలికారు.

వ్యవసాయం మరియు అనుబంధ రంగాలపై జాయింట్ వర్కింగ్ గ్రూప్ సమావేశం 15 నవంబర్ 2023న జరగడం పట్ల కేంద్ర మంత్రి శ్రీ తోమర్ తన ఆనందాన్ని పంచుకున్నారు. కాలానికి సంబంధించిన వర్క్ ప్లాన్ అమలులో మనం ముందుకు సాగడం ప్రోత్సాహకరంగా ఉందని కూడా ఆయన అన్నారు. 2023–2027. ఆహార భద్రత మరియు పోషకాహారానికి దక్కన్ ఉన్నత స్థాయి సూత్రాలు, భారతదేశం యొక్క ఉ20 ప్రెసిడెన్సీ సమయంలో ప్రారంభించబడిన మిల్లెట్స్ మరియు ఇతర ప్రాచీన ధాన్యాల అంతర్జాతీయ పరిశోధనా కార్యక్రమం (మహరిషి) వంటి ప్రయత్నాలు సవాళ్లను ఎదుర్కోవడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని శ్రీ తోమర్ చెప్పారు. ఆహార అభద్రత, ఆకలి మరియు పోషకాహారలోపానికి సంబంధించినది. హైదరాబాద్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్‌లో ఉన్న సెక్రటేరియట్ మహర్షిలో భాగం కావాలని మంత్రి సురినామ్‌ను ఆహ్వానించారు. భారతదేశం మరియు సురినామ్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న పలకలకు మిల్లెట్ (శ్రీ అన్న) తీసుకురావడానికి కలిసి పని చేయవచ్చు.

ఈ సమావేశం రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు మార్గం సుగమం చేస్తుందని మిస్టర్ ఆల్బర్ట్ ఆర్. రామ్‌దిన్ పంచుకున్నారు. ఆహారం మరియు ఇంధన భద్రతకు సంబంధించిన జంట సమస్యలు సమీప భవిష్యత్తులో ప్రధాన ఆందోళనగా ఉద్భవించనున్నాయని, ఈ రంగాల్లో పరస్పరం సహకరించుకోవడానికి రెండు దేశాలకు విస్తారమైన అవకాశాలు ఉన్నాయని ఆయన నొక్కి చెప్పారు. సురినామ్ మిల్లెట్ల పెంపకం కోసం ఒక ప్రాజెక్ట్‌ను ప్రారంభించిందని మరియు మహరిషి చొరవలో భాగం కావడానికి ఆసక్తిని వ్యక్తం చేశారని ఆయన పేర్కొన్నారు. భారతదేశం మరియు సురినామ్ శిక్షణ మరియు అధ్యయన సందర్శనలు, సాంకేతిక సహాయం, వాతావరణ మార్పు, జెర్మ్‌ప్లాజమ్ మార్పిడి మరియు ఆహార ప్రాసెసింగ్‌కు సంబంధించిన రంగాలలో జ్ఞానాన్ని పంచుకోవడం వంటి రంగాలపై దృష్టి పెట్టగలవని ఓటీ ఆల్బర్ట్ ఖీ. రామ్‌డిన్ హైలైట్ చేశారు. సురినామ్ ఆయుర్వేద ఆరోగ్య కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేస్తోంది మరియు ఔషధ మొక్కల పెంపకంలో భారతదేశ సహకారం కోసం ఎదురుచూస్తోంది.

# మాజీ సైనికులకు స్కాలర్‌షిప్ కోసం రక్షణ మంత్రిత్వ శాఖ ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌తో సహకరిస్తుంది

న్యూఢిల్లీ, డిసెంబర్ 7:డిసెంబరు 7న జరుపుకునే సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకుని, తిరిగి వచ్చే సైనిక సిబ్బందికి స్కాలర్‌షిప్ కోసం డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎక్స్-సర్వీస్‌మెన్ వెల్ఫేర్, డిఫెన్స్ మినిస్ట్రీ (ఓనీఅ) ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఎఃః)తో ఒక సహకారాన్ని కుదుర్చుకుంది. పదవీ విరమణ తర్వాత పౌర జీవితం. సహకారం కింద, ఎఃః తన పోస్ట్‌గ్రాడ్యుయేట్ మరియు అధునాతన మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్‌లలోని సిబ్బందికి 50% ట్యూషన్ ఫీజు మినహాయింపును అందిస్తుంది, మొత్తం సంవత్సరానికి రూ. 2.3 కోట్లు. ప్రతి విద్యా సంవత్సరంలో 22 మంది మాజీ సైనికులకు ప్రయోజనం చేకూరుతుంది. సాయుధ దళాల సిబ్బంది మరియు అనుభవజ్ఞులు ఇప్పటికే కలిగి ఉన్న విస్తారమైన నైపుణ్యానికి తాజా మరియు లోతైన నిర్వహణ నైపుణ్యాలను అందించడం ఈ సహకారం లక్ష్యం.

సెక్రటరీ (మాజీ సైనికుల సంక్షేమ శాఖ) శ్రీ విజయ్ కుమార్ సింగ్ ఎఃః ఓనీఅ సహకారంతో ప్రవేశించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "చాలా మంది సాయుధ దళాల సిబ్బంది చిన్న వయస్సులోనే పదవీ విరమణ చేస్తారు మరియు అత్యంత క్రమశిక్షణతో, దేశానికి సేవ చేయాలనే ఉత్సాహంతో మరియు శక్తితో నిండి ఉంటారు. ఈ చొరవ మా అనుభవజ్ఞులకు మరియు త్వరలో పదవీ విరమణ చేయబోయే సిబ్బందికి ISB లో ప్రపంచ స్థాయి విద్యను అభ్యసించడానికి మరియు 2047 నాటికి విక్షిత్ భారత్‌ను రూపొందించడంలో నాయకత్వ పాత్ర పోషించడానికి విలువైన అవకాశాన్ని అందిస్తుంది, "అని ఆయన అన్నారు.

సహకారం మరియు దేశ నిర్మాణానికి మరింత సహకారం అందించే అవకాశం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేసిన డీన్, ISB ప్రొఫెసర్ మదన్ పిల్లుట్ల మాట్లాడుతూ, 50% ట్యూషన్ ఫీజు మాఫీ అచంచలమైన నిబద్ధతతో మరియు సాటిలేని దేశాన్ని రక్షించే సాయుధ దళాల సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేసే మార్గమని పేర్కొన్నారు. శౌర్యం. "సైనికులు క్రమశిక్షణ, నాయకత్వం మరియు నిబద్ధతను పెంపొందించుకుంటారు – ప్రాముఖ్యత కలిగిన ఏ పాత్రలోనైనా మెరుపు యొక్క పునాది. దేశానికి సేవ చేయడానికి అంకితమైన వారికి ప్రపంచ స్థాయి విద్యను మరింత అందుబాటులోకి తీసుకురావడమే ఈ చొరవ లక్ష్యం, "అని ఆయన అన్నారు.

ISB దాని పూర్వ విద్యార్థులలో 100 మంది అనుభవజ్ఞులను కలిగి ఉంది. వారు తరగతి గదికి గణనీయమైన విలువను తెస్తారు మరియు పూర్వ విద్యార్థుల నెట్‌వర్క్‌ను బలోపేతం చేస్తారు.

# క్లీన్ ఎనర్జీ ట్రాన్సిషన్ చేయడానికి స్మాల్ న్యూక్లియర్ రియాక్టర్స్ వంటి కొత్త టెక్నాలజీలపై ప్రభుత్వం పని చేస్తోంది

న్యూఢిల్లీ, డిసెంబర్ 7:ఈరోజు లోక్‌సభలో ఒక ప్రశ్నకు వ్రాతపూర్వక సమాధానంలో, కేంద్ర సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత) సైన్స్ ఉ టెక్నాలజీ; MoS PMO, పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్, పెన్షన్స్, అటామిక్ ఎనర్జీ మరియు స్పేస్, డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, విద్యుత్ ఉత్పత్తికి అత్యంత ఆశాజనకమైన క్లీన్ ఎనర్జీ ఎంపికలలో అణుశక్తి ఒకటిగా పరిగణించబడుతుంది.

రాబోయే సంవత్సరాల్లో శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించగల అణుశక్తిని ఉపయోగించుకునే వ్యూహం కోసం ప్రపంచవ్యాప్తంగా ఒత్తిడి ఉంది. మాడ్యులారిటీ, స్కేలబిలిటీ, చిన్న పాదముద్ర మరియు మెరుగైన భద్రత వంటి వాటి ప్రత్యేక లక్షణాలతో స్మాల్ మాడ్యులర్ రియాక్టర్స్ (SMRs) అని పిలవబడే చిన్న కెపాసిటీ అటామిక్ పవర్ ప్లాంట్లు రిటైర్ అవుతున్న బొగ్గు ఆధారిత థర్మల్ పవర్ స్టేషన్ సైట్‌ల పునర్నిర్మాణానికి ఆకర్షణీయమైన ఎంపికగా ఉన్నాయి. చిన్న మాడ్యులర్ రియాక్టర్లను (SMRs) దేశవ్యాప్తంగా ప్రత్యేకించి పెద్ద అణు కర్మాగారాలకు అనువుగా లేని ప్రదేశాలలో అమర్చడం వలన తక్కువ కార్బన్ విద్యుత్తును పెద్ద మొత్తంలో ఉత్పత్తి చేయవచ్చు. శిలాజ ఇంధన వినియోగం నుండి దూరంగా ఉండటానికి, వృద్ధాప్య శిలాజ ఇంధనం ఆధారిత పవర్ ప్లాంట్‌లను పునర్నిర్మించడం కోసం SMRను ఇన్‌స్టాల్ చేయవచ్చు మరియు ఆపరేట్ చేయవచ్చు.

ఏది ఏమైనప్పటికీ, ఞాఓఖీలు బేస్ లోడ్ ప్లాంట్లుగా పనిచేసే సాంప్రదాయిక పెద్ద-పరిమాణ అణు విద్యుత్ ప్లాంట్‌లకు ప్రత్యామ్నాయంగా పనిచేయవు.

రేడియేషన్‌ను కలిగి ఉండటానికి మరియు అన్ని పరిస్థితులలో ప్రజలకు బహిర్గతం కాకుండా ఉండటానికి కఠినమైన నియంత్రణ అవసరాలకు అనుగుణంగా అణు విద్యుత్ ప్లాంట్లు వ్యవస్థాపించబడ్డాయి మరియు నిర్వహించబడతాయి. ఞాఓఖీల యొక్క సాంకేతిక-వాణిజ్య అంశాలు ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా ప్రారంభ దశలోనే ఉన్నాయి మరియు దాని పెద్ద-స్థాయి విస్తరణ అంతర్జాతీయ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ (IAEA)) ద్వారా ప్రపంచవ్యాప్తంగా రెగ్యులేటరీ హార్మోనైజేషన్ సహా వివిధ అంశాలపై ఆధారపడి ఉంటుంది, ప్రత్యేకించి అత్యవసర ప్రణాళిక జోన్ మరియు ప్రజల ఆమోదాన్ని పరిగణనలోకి తీసుకుంటుంది.

స్మాల్ మాడ్యులర్ రియాక్టర్స్ (SMR) అనేది పారిశ్రామిక డీకార్బనైజేషన్‌లో ఒక మంచి సాంకేతికత, ప్రత్యేకించి విశ్వసనీయమైన మరియు నిరంతర విద్యుత్ సరఫరా అవసరం. క్లీన్ ఎనర్జీ ట్రాన్సిషన్‌కు తన నిబద్ధతను నెరవేర్చడానికి, SMR అభివృద్ధికి సంబంధించిన చర్యలను భారతదేశం పరిశీలిస్తోంది.

# సౌత్ ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ గ్రీన్ కవర్‌ని పెంచడానికి "మియావాకి" ప్లాంటేషన్



న్యూఢిల్లీ, డిసెంబర్ 7:ఛత్తీసగఢ్‌లోని కోల్ బెల్ట్ ప్రాంతంలో అటవీ విస్తీర్ణాన్ని పెంపొందించే ప్రయత్నంలో, కోల్ ఇండియా లిమిటెడ్ అనుబంధ సంస్థ, సౌత్ ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ (SECL) తన కార్యాచరణ ప్రాంతాల్లో మొదటిసారిగా మియావాకీ పద్ధతిని ఉపయోగించి ప్లాంటేషన్‌ను చేపట్టనుంది. కంపెనీ రెండు హెక్టార్లలో మియావాకీ అటవీప్రాంతాన్ని పైలట్ ప్రాజెక్ట్‌గా అభివృద్ధి చేయ SECL యొక్క గెవ్రా ప్రాంతంలో ప్రసిద్ధ జపనీస్ సాంకేతికతను ఉపయోగిస్తుంది. 4 కోట్ల అంచనా వ్యయంతో ఛత్తీస్‌గఢ్ రాజ్య వాన్ వికాస్ నిగమ్ (CGRVVN)) భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్ట్ అమలు చేయబడుతుంది.

మియావాకీ టెక్నిక్‌ని ఉపయోగించి ప్లాంటేషన్‌ను రెండేళ్ల వ్యవధిలో నిర్వహిస్తారు, ఇందులో సుమారు 20,000 మొక్కలు నాటారు. ఈ ప్లాంటేషన్‌లో బర్గద్, పీపాల్, ఆమ్, జామున్ మొదలైన పెద్ద మొక్కలు, కరంజ్, ఆమ్లా, అశోక్ మొదలైన మధ్యస్థ మొక్కలు, కనేర్, గుడాల్, త్రికోమా, బెర్, అంజీర్, నింబు మొదలైన చిన్న మొక్కలు ఉంటాయి.మియావాకీ ప్లాంటేషన్ పద్ధతిని 70వ దశకంలో జపనీస్ వృక్షశాస్త్రజ్ఞుడు మరియు మొక్కల జీవావరణ శాస్త్రంలో నిపుణుడు మిస్టర్ అకిరా మియావాకీ ప్రారంభించారు. ప్లాంటేషన్ యొక్క ఈ సాంకేతికత ప్రతి చదరపు మీటరులో స్థానిక చెట్లు, పొదలు మరియు గ్రౌండ్‌కవర్ మొక్కలను నాటడం. ఈ పద్ధతి భూమి యొక్క చిన్న పొట్లాలకు అనువైనది మరియు పొడవైన చెట్ల దట్టమైన పందిరి పొరను సృష్టిస్తుంది.

మియావాకీ ప్లాంటేషన్ కోసం ఎంచుకున్న జాతులు సాధారణంగా ఎక్కువ నిర్వహణ అవసరం లేని మొక్కలు మరియు కఠినమైన వాతావరణం మరియు నీటి-కొరత పరిస్థితులను తట్టుకోగలవు మరియు ఇప్పటికే ఉన్న పరిస్థితులలో వేగంగా పెరుగుతాయి, ఇవి ఆకుపచ్చ రంగును కలిగి ఉంటాయి.

స్థానిక సంఘాలు మరియు వన్య ప్రాణులకు ప్రయోజనం చేకూర్చేలా గ్రీన్ కవర్

SECL లోని మియావాకీ ప్లాంటేషన్ పైలట్ ప్రాజెక్ట్ దేశంలోని అతి పెద్ద బొగ్గు గని అయిన గెవ్రా గనిలో మరియు చుట్టుపక్కల ఉన్న పచ్చదనాన్ని తక్కువ వ్యవధిలో పెంచడంలో సహాయపడుతుంది. ఫలాలను ఇచ్చే దేశీయ జాతులు, అవెన్యూ మరియు అలంకారమైన చెట్లు స్థానిక సంఘాలు మరియు వన్యప్రాణులకు సహాయ పడతాయి. ప్రాజెక్ట్ కింద అభివృద్ధి చేయబడిన అడవి దుమ్ము కణాలను గ్రహించడంలో మరియు ఉపరితల ఉష్ణోగ్రతను నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

## నేడు తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో సీఎం జగన్ పర్యటన

అమరావతి, డిసెంబర్ 7:రేపు తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో సీఎం జగన్ పర్యటించనున్నారు. తీరం దాటిన తర్వాత కూడా అది ఉత్తరాంధ్రపై తీవ్ర ప్రభావం చూపింది. మరికొన్నిరోజుల్లో పంట చేతికొస్తుందనగా, మిగ్జామ్ విరుచుకుపడడంతో రైతాంగం భారీగా నష్టపోయింది.

పలుచోట్ల తుఫాను ప్రభావంతో ప్రాణనష్టం కూడా జరిగింది. రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. చెట్లు విరిగిపడి విద్యుత్ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది.

ఈ నేపథ్యంలో, సీఎం జగన్ తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో రేపు పర్యటించనున్నారు. తిరుపతి జిల్లా గూడూరు, బాపట్ల జిల్లాల్లో సీఎం పర్యటన సాగనుంది.



# కనకదుర్గమ్మను దర్శించుకున్న సీఎం జగన్- ఆలయ పనులకు శంకుస్థాపనలు



అమరావతి, డిసెంబర్ 7:రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ వారిని దర్శించుకున్నారు. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, పలు ఆలయాల ప్రారంభోత్సవం సందర్భంగా ఇవాళ ఇంద్రకీలాద్రికి వచ్చిన సీఎం జగన్మోహన్ రెడ్డికి ఆలయ అధికారులు, వేద పండితులు, అర్చకులు, పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకున్న సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక పూజలను నిర్వహించగా, మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం చేశారు. వేద పండితులు, వైదిక కమిటీ సభ్యులు అమ్మవారి ప్రసాదాన్ని అందజేయగా.. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి స్వీకరించారు. దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, ఈవో కెవిఎస్ రామారావు, ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కర్నాటి రాంబాబు అమ్మవారి చిత్రపటాన్ని ప్రసాదాలను అందజేశారు. అంతకుముందు కనకదుర్గనగర్ వద్ద ఆలయ అభివృద్ధి పనులకు సంబంధించి శంకుస్థాపన కార్యక్రమాన్ని శ్రీకారం చేశారు. రూ.216 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఆలయ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. అలాగే పలు ఆలయాలను పునర్నిర్మాణం చేసిన సందర్భంగా వాటిని ప్రారంభించారు. సీఎం పర్యటన సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో ఇంద్రకీలాద్రిపై గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

# గజ్వేల్‌లో ప్రచారం చేస్తే కేసీఆర్ ఓడిపోయేవారు.. రాజగోపాల్‌రెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 7:గజ్వేల్‌లోతాను ప్రచారం చేస్తే కేసీఆర్ ఓడిపోయేవారని కాంగ్రెస్ నేత, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ సీనియర్ నేత మల్లు భట్టి విక్రమార్కను తెలంగాణ డిప్యూటీ సీఎంగా హైకమాండ్ ఎంపిక చేయడంపై రాజగోపాల్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. గురువారం ఉదయం భట్టి నివాసానికి వెళ్లి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా భట్టి నివాసం ముందు మీడియాతో మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇక రాజకీయాల నుంచి రిటైర్ అయితే బాగుంటుందని వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా సేవలందించాలని తాను ఆశించినట్లు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చెప్పారు. మంత్రివర్గంలో ప్రస్తుతం చోటు దక్కకపోయినా సెకండ్ ఫేజ్ (మంత్రివర్గ విస్తరణ) లో తనకు తప్పకుండా చోటు దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మంత్రి పదవి చేపడితే ప్రజలకు మరింత సేవ చేస్తానని ఆయన వివరించారు. తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. రాష్ట్రాన్ని దేశం మొత్తానికీ రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు.

# తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులు అధైర్యపడొద్దు

## - అండగా ఉంటా..ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి హామీ
## -యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులు

అమరావతి డిసెంబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: మించౌగ్ తుఫాన్ ప్రభావంతో తీవ్రంగా నష్టపోయిన రైతులు అధైర్యపడొద్దు.. అండగా ఉంటామని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం నాడు తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులతో సీఎం జగన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో తుఫాన్ ప్రభావం, చేపడుతున్న సహాయచర్యలపై అధికారులు సీఎం జగన్‌రెడ్డికి వివరించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ...“వర్షాలు కొంత తగ్గుముఖం పట్టాయి. ప్రస్తుతం తుఫాన్ బలహీనపడి అల్పపీడనంగా మారింది. తుఫాన్ వల్ల వర్షాలు విస్తృతంగా పడ్డాయి. కలెక్టర్లు, సీనియర్ ఐఏఎస్ అధికారులు స్పెషల్ ఆఫీసర్లుగా క్షేత్రస్థాయిలో చాలా బాగా పనిచేశారు. బాధితులకు సకాలంలో సాయం అందించాలి.పదిరూపాయలు ఎక్కవ ఖర్చు అయినా బాధితులకు మంచి సహాయం అందాలి. బాధితులకు చేసే సాయంలో లోటు రాకూడదు. వర్షాల వల్ల ఇళ్లు దెబ్బతిన్న వారికి రూ.10వేలు ఇవ్వాలి. క్యాంపుల నుంచి తిరిగి ఇళ్లకు వెళ్తున్న సందర్భంలోనూ వారికి అవసరం అయిన సాయం చేయాలి. పొలాల్లో నీటిని త్వరితగతిన తొలగించాలి. పంటపొలాల్లో ఉన్న వరదనీటిని పూర్తిగా తొలగించడంపై దృష్టి పెట్టాలి” అని సీఎం జగన్ తెలిపారు. “పంటల రక్షణ, పంటలకు పరిహారం అందించడం, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయడం దగ్గర నుంచి అన్ని రకాలుగా రైతులకు అండగా ఉండాలి. 80 శాతం సబ్సిడీపై విత్తనాల సరఫరాకూ అన్ని రకాలుగా సిద్ధం కావాలి. యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేపట్టండి. యుద్ధ ప్రాతిపదికన విద్యుత్‌ను పునరుద్ధరించాలి. రోడ్లు దెబ్బతిన్న ప్రాంతాల్లో రవాణా పునరుద్ధరణకు వెంటనే చర్యలు తీసుకోవాలి. వర్షాలు తగ్గుముఖం పట్టిన ప్రాంతాల్లో వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్యంపై దృష్టిసారించండి. అధికారులంతా బాగానే పనిచేస్తున్నారు. మేమందరం మీకు తోడుగా ఉన్నాం. ఒక్క ఫోన్ కాల్ దూరంలో ఉన్నాం. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొండి. దురదృష్టవశాత్తూ విధి నిర్వహణలో ఉండగా చెట్టుకూలి కానిస్టేబుల్ చనిపోయాడు. ఆ కుటుంబాన్ని కూడా ప్రభుత్వం ఆదుకుంటుంది. ఆ కుటుంబానికి రూ.30 లక్షలు సాయం అందిస్తాం” అని సీఎం జగన్‌రెడ్డి భరోసా ఇచ్చారు.


# తుఫాన్ రాకను ముందే పసిగట్టడంలో జగన్ ప్రభుత్వం విఫలం

## - రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిదే
## -తెలుగు రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి

అమరావతి డిసెంబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో సర్వంకోల్పోయిన రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దేనని తెలుగు రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుధవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ... “రైతులకు జరిగిన నష్టానికి.. రాష్ట్రం తుఫాన్ బారిన పడి ప్రజలు కష్టాలపాలు కావడానికి జగన్‌రెడ్డి, అతని ప్రభుత్వ నిద్రావస్థే కారణం. ల్యాండ్, శాండ్, వైన్, మైన్ సహా ఇతర వనరుల దోపిడీకోసం చేస్తున్న ముందస్తు పథకరచనలో సగం కూడా మిచౌంగ్ తుఫాన్ బారి నుంచి ప్రజలను జగన్‌రెడ్డి కాపాడలేకపోయారు. తుఫాన్ రాకను ముందే పసిగట్టి ప్రజలను అప్రమత్తం చేయడంలో, పంటలు కాపాడటంలో జగన్‌రెడ్డి అతని అధికారయంత్రాంగం ఘోరంగా విఫలమయింది. తుఫాన్ వల్ల సర్వంకోల్పోయిన ప్రతిరైతు కన్నీళ్లు ముఖ్యమంత్రే తుడవాలి” అని మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. “నిబంధనలు పక్కన పెట్టి మరీ మానవతాధృక్పథంతో జగన్‌రెడ్డి అన్నదాతలకు అండగా నిలవాలి. తుఫాన్ వల్ల దెబ్బతిన్న హెక్టార్ వరిపైరుకు ప్రభుత్వం రూ.30వేల ఇన్ పుట్ సబ్సిడీ, ఆక్వా సాగుకి రూ.50వేలు, హెక్టార్ అరటికి రూ.40వేలు, హెక్టార్ చెరకు పైరుకి రూ.30వేలు, హెక్టార్ పత్తికి రూ.25వేలు, మిర్చికి రూ.50వేల పరిహారం అందించాలి. మొక్కజొన్న, జొన్న, ఇతర అపరాలకు హెక్టారుకు రూ.15వేలు .. జీడిపంటకు రూ.50వేలు ఇవ్వాలి. మిచౌంగ్ తుఫాన్ వల్ల ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలకు ( ఒక్కో కుటుంబానికి) రూ.10లక్షల పరిహారం అందించాలి. చనిపోయిన గొర్రెలు..ఇతర పశువులకు కూడా నష్టపరిహారం అందించాలి. కూలిపోయిన ఇళ్లు.. ఇతర నిర్మాణాలకు తగినంత ఆర్థికసాయం ప్రజలకు అందించాలి. జగన్‌రెడ్డి తక్షణమే తన వైఖరి మార్చుకొని రైతులవద్దకు వెళ్లి.. వారితో మాట్లాడి జరిగిన నష్టాన్ని గుర్తించి ప్రతి ఒక్కరినీ ఆదుకోవాలి” అని మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు.

# నగరంలో కేన్సర్ నకిలీ మందుల గుట్టు రట్టు

## -తెలియడంతో డ్రగ్స్ కంట్రోల్ అధికారులు దాడి
## -మూతపడిన ఓ కంపెనీ నకిలీ మందులు తయారు చేసి కొరియర్ ద్వారా సరఫరా
## - రూ. 4.35 కోట్ల విలువ చేసే నకిలీ మందులు స్వాధీనం



హైదరాబాద్ డిసెంబర్ (ఎక్స్ ప్రెస్ న్యూ స్):): నగరంలో కేన్సర్ నకిలీ మందులు చలామణిలో ఉన్నట్లు తెలియడంతో డ్రగ్స్ కంట్రోల్ అధికారులు దాడి చేయడంతో గుట్టు రట్టయింది. మూడేళ్ల క్రితం మూతపడిన ఓ కంపెనీ నకిలీ మందులు తయారు చేసి కొరియర్ ద్వారా సరఫరా చేస్తోంది. రూ. 4.35 కోట్ల విలువ చేసే నకిలీ మందులు స్వాధీనం చేసుకున్నారు. కేన్సర్ వచ్చిందంటే సగం ప్రాణం పోయినట్లే. సకాలంలో చికిత్స తీసుకోకపోతే ప్రాణాలకు ముప్పు. మూడు, నాలుగో స్టేజ్‌లో గుర్తిస్తే మరింత ఇబ్బందికర పరిస్థితులు. ఇంతటి ప్రాణాంతక కేన్సర్ మందులూ విక్రయిస్తుండడంతో అవి వాడి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. మందులు వాడినప్పటికీ కేన్సర్ తగ్గకపోవడంతో బాధితులు ఇబ్బంది పడుతున్నారు. డాక్టర్లు రాశారు కదా అని మార్కెట్‌లో విక్రయిస్తున్నవి కొనుగోలు చేస్తున్నారు. అవి ఏ మందులో తెలియక ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారు. ఔషధాల్లో వాడాల్సిన పదార్థాలకు బదులుగా ఇతర పదార్థాలు వాడడం, వాడాల్సిన స్థాయిలో పదార్థాలను ఉపయోగించకుండా సాధారణ పదార్థాలను వినియోగిస్తున్నారు. చాక్‌పీస్ సుద్ద, గ్లూకోజ్ పౌడర్, చక్కెర నీళ్లు వంటి వాటిని కలిపి నకిలీ మందులు తయారు చేస్తున్నారు. కొన్ని కంపెనీలు నకిలీ, నాసిరకం మందులు తయారు చేసి మార్కెట్లోకి విడుదల చేస్తుండడంతో ప్రజలు నష్టపోవాల్సి వస్తోందని వైద్యులు తెలిపారు.

# జిల్లాలో ఎన్టీఆర్ విగ్రహం ధ్వంసం- ప్రభుత్వంపై చంద్రబాబు ఆగ్రహం

అమరావతి, డిసెంబర్ 7:బాపట్ల జిల్లా లోని బర్తిపూడిలో ఎన్టీఆర్ విగ్రహాన్ని దుండగులు ధ్వంసం చేశారు. అర్ధరాత్రి వేళ విగ్రహం తల పగులగొట్టి పరారయ్యారు. దీనిపై స్థానిక టిడిపి నేతలు పోలీసులకు ఫిర్యాదు చశారు..కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.. కాగా,

ఈ ఘటనను తెలుగుదేశం అధినేత చంద్రబాబు , పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఖండించారు. అర్ధరాత్రి వెళ్లి ఎన్టీఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం ఒక సిగ్గుమాలిన చర్య అని చంద్రబాబు మండిపడ్డారు. మహనీయుల పట్ల అగౌరవంగా వ్యవహరించడం వైకాపా అహంకారానికి నిదర్శనమన్నారు. బాధ్యులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఓటమి భయంతో వైకాపా ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడుతోందని లోకేశ్ ఆరోపించారు. తెలుగు ప్రజల గుండెల్లో కొలువైన ఎన్టీఆర్ స్థానాన్ని వైకాపా.. ఆయన విగ్రహాల కూల్చివేతతో చెరిపేయలేదని స్పష్టం చేశారు. 3 నెలల్లో కూల్చిన వారితోనే ఎన్టీఆర్ విగ్రహం కూల్చిన చోటే మళ్లీ పెట్టిస్తామని అన్నారు. జై తెలుగుదేశం.. జోహార్ ఎన్టీఆర్.. అంటూ లోకేష్ నినదించారు. వాళ్లు ధ్వంసం చేసింది విగ్రహాన్ని కాదు తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీకను అని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మండిపడ్డారు.

# ప్రకృతిని కాపాడేందుకు గ్రీన్ ఇండియా చాలెంజ్‌ను కొనసాగిస్తాం: ఎంపీ సంతోశ్

హైదరాబాద్, డిసెంబర్ 7:పర్యావరణ రక్షణతోపాటు మొక్కలు నాటడం ద్వారా మన ప్రకృతిని కాపాడుకునేందుకుగ్రీన్ ఇండియా చాలెంజ్ సంప్రదాయాన్ని కొనసాగిస్తామని ఎంపీ సంతోశ్ కుమార్ అన్నారు. తన పుట్టిన రోజు సందర్భంగా ఎర్రవల్లిలోని నివాసంలో ఆయన సిల్వర్ ఓక్ మొక్కలను నాటారు. పుట్టిన రోజుతోపాటు సందర్భం ఏదైనా ప్రతిఒక్కరు మొక్కలు నాటాలని ఆయన కోరారు.

రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు మానసపుత్రిక ‘తెలంగాణకు హరితహారం’ స్ఫూర్తితో 2018లో ఎంపీ సంతోష్‌కుమార్ గ్రీన్ ఇండియా చాలెంజ్‌ను ప్రారంభించారు. ఒక్కరు మూడు మొక్కలు నాటి, మరో ముగ్గురిని మొక్కలు నాటాల్సిందిగా చాలెంజ్ విసరటమే ఈ కార్యక్రమ స్ఫూర్తి. ఇది ప్రారంభమైన అనతికాలంలోనే దేశవ్యాప్తంగా ఉద్యమరూపం దాల్చింది. అనేక రంగాల ప్రముఖులను ఏకతాటిపైకి చేర్చి హరిత స్ఫూర్తిని నింపింది గ్రీన్ ఇండియా చాలెంజ్ కశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా, గుజరాత్ నుంచి అస్సాం దాకా నలుదిక్కులకు వ్యాపించింది. మొక్కలు నాటడం, పచ్చదనం పెంచటం ఉద్యమస్ఫూర్తితో కొనసాగుతున్నది. గత నాలుగేండ్లలో గిన్నిస్ రికార్డుతో పాటు ముక్కోటి వృక్షార్చన, ఊరూరా జమ్మిచెట్టు వంటి వినూత్న కార్యక్రమాలతో కోట్లాది మొక్కలను నాటడం, సంరక్షించటం, అటవీ ప్రాంతాలను దత్తత తీసుకొని అభివృద్ధి చేయటం వంటి కార్యక్రమాలను గ్రీన్ ఇండియా చాలెంజ్ చేపట్టింది. పుట్టినరోజుతో పాటు ఏ ఇంట ఎలాంటి వేడుక జరిగినా మొక్కనాటి పండగ చేసుకోవటం ఇప్పుడు ఆనవాయితీగా మార్చటంలో గ్రీన్ ఇండియా చాలెంజ్ విజయవంతమైంది.



# దైవ చింతనతో మానసిక ప్రశాంతత : ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి



సూర్యపేట, డిసెంబర్ 7: (నేటినిజం ప్రతినిధి): దైవచింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని పెన్ పహాడ్ మండలం మాచవరం గ్రామంలో నూతనంగా నిర్మితమైన శ్రీ సీతా రామచంద్రస్వామి ఆలయ 16 రోజుల పండుగ వేడుకలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆధ్యాత్మికతతో ప్రస్తుత పరిస్థితులు ఇబ్బందికరమైనప్పటికీ రాబోయే కాలం అంతా మంచే జరుగుతుందన్న ఆశావాద దృక్పథం అలవడుతుందన్నారు. ధ్యానంలో మానసిక ప్రశాంతతను పొందవచ్చని తెలిపారు. చిన్నప్పటి నుంచే ఆధ్యాత్మిక చింతనను దైనందిన జీవితంలో భాగముగా చేసుకోవడం వలన ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎన్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, పెన్‌పహాడ్ జెడ్పీటీసీ మామిడి అనిత, మండలాధ్యక్షులు దొంగరి యుగంధర్, బొబ్బయ్య, బిట్టు నాగేశ్వరరావు, చీదేళ్ల ఎంపీటీసీ జూలకంటి వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్‌లో చిక్కుకుపోయిన కర్ణాటక సీఎం సిద్దరామయ్య

హైదరాబాద్, డిసెంబర్ 7: తెలంగాణ రెండో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి మరికాసేపట్లో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఎల్బీ స్టేడియంలో గవర్నర్ తమిళిసై ఆయనతో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ అధినేత మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక వాద్ర, హిమాచల్ ముఖ్యమంత్రి సుఖ్విందర్ సుఖు, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఇతర ప్రముఖులు హాజరయ్యారు.

కాగా, ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ట్రాఫిక్‌లో చిక్కుకుపోయారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి ప్రత్యేక కాన్వాయ్‌లో సిద్ధరామయ్య ఎల్బీ స్టేడియానికి వస్తున్నారు. ఈ క్రమంలో రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేతలతో కూడిన కాన్వాయ్ బంజారాహిల్స్‌లోని తాజ్ కృష్ణ హోటల్ నుంచి ఎల్బీ స్టేడియానికి ప్రారంభమైంది. దీంతో అసెంబ్లీ కూడలిలో పోలీసులు ట్రాఫిక్‌ను నిలిపివేశారు. అదే సమయంలో సిద్ధరామయ్య కాన్వాయ్ రవీంద్రభారతి కూడలికి చేరుకున్నారు.

# వీర్ నారీలు, మాజీ సైనికులు వారి కుటుంబాల సంక్షేమం కోసం సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి ఉదారంగా సహకరించాలి

న్యూఢిల్లీ, డిసెంబర్ 7:సాయుధ దళాల పతాక దినోత్సవం (ంఈఈఆ) నిధికి హృదయపూర్వకంగా విరాళాలు అందించాలని మరియు వీర్ నారీలు, మాజీ సైనికులు మరియు వారి కుటుంబాల సంక్షేమం కోసం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నంలో భాగం కావాలని రక్షా మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డిసెంబరు 7న జరుపుకునే ంఈఈఆకి సంబంధించిన ఒక సందేశంలో, శ్రీ రాజ్‌నాథ్ సింగ్ అనుభవజ్ఞుల సంరక్షణ, సహాయం, పునరావాసం మరియు చికిత్స కోసం రక్షణ మంత్రిత్వ శాఖ చేస్తున్న ప్రయత్నాలకు సహకరించడం ప్రతి పౌరుడి నైతిక బాధ్యత అని పేర్కొన్నారు. , అనేక సంక్షేమ పథకాల ద్వారా యుద్ధ వితంతువులు మరియు వారిపై ఆధారపడినవారు. వారికి మనందరి నుండి తగిన గుర్తింపు వచ్చేలా చూడటం మన సమిష్టి బాధ్యత అని ఆయన అన్నారు.

సైనికులు క్రమశిక్షణ, అంకితభావం మరియు దేశభక్తితో సరిహద్దులను కాపాడతారని, ప్రకృతి మరియు మానవ నిర్మిత విపత్తుల సమయంలో సహాయక చర్యలు ఉ రెస్క్యూ ఆపరేషన్‌లలో విలువైన సహకారం అందించడంతోపాటు ప్రపంచవ్యాప్తంగా శాంతి పరిరక్షక కార్యక్రమాలలో పాల్గొంటారని రక్షా మంత్రి ఉద్ఘాటించారు. దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమాధికారాన్ని కాపాడేందుకు అనేకమంది శారీరక వికలాంగులయ్యారని, మాతృభూమి సేవలో అత్యున్నత త్యాగం చేసిన వీర జవాన్లకు నివాళులర్పించారు. AFFD ఫండ్‌లో ప్రజలు తమ సహకారాన్ని అందించాలని మరియు ఈ ఉదాత్తమైన కార్యక్రమంలో చేరడానికి ఇతరులను ప్రేరేపించాలని ఆయన ప్రజలను కోరారు.

ఈ సందర్భంగా రక్ష రాజ్య మంత్రి శ్రీ అజయ్ భట్ సాయుధ దళాల సిబ్బందికి, మాజీ సైనికులకు మరియు వారి కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపారు. దేశాన్ని రక్షించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్న సైనికులకు కృతజ్ఞతలు తెలియజేయడానికి ంఈఈఆ ప్రజలకు అవకాశం కల్పిస్తుందని ఆయన పేర్కొన్నారు. AFFD ఫండ్‌కు సహకరించాలని మరియు సంక్షేమ పథకాలకు మద్దతు ఇవ్వాలని ఆయన ప్రజలను కోరారు.

రక్షణ కార్యదర్శి శ్రీ గిరిధర్ అరమనే తన సందేశంలో, దేశ సార్వభౌమాధికారం మరియు సమగ్రతను నిలబెట్టడానికి ధైర్యంగా పోరాడుతున్న మరణించిన వీరులు ఉ యూనిఫాంలో ఉన్న వారికి నివాళులర్పించారు మరియు ంఈఈఆ ఫండ్‌లో ప్రజల నుండి ఉదారంగా విరాళాలు అందించాలని పిలుపునిచ్చారు. మాజీ సైనికులు, వీర్ నారీలు మరియు వారిపై ఆధారపడిన వారికి ఓనీఆ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల గురించి AFFD ప్రజలకు అవగాహన కల్పిస్తుందని సెక్రటరీ (మాజీ సైనికుల సంక్షేమం) శ్రీ విజయ్ కుమార్ సింగ్ ఆకాంక్షించారు.

AFFD మాతృభూమిని రక్షించడానికి సరిహద్దుల్లో ధైర్యంగా పోరాడే మరణించిన వీరులు మరియు సిబ్బంది యూనిఫాంను గౌరవించటానికి జరుపుకుంటారు. మాజీ సైనికుల సంక్షేమ శాఖ, ఓనీఆ, వికలాంగులతో సహా యుద్ధ వితంతువులు, మరణించిన సైనికులు మరియు మాజీ సైనికుల సంక్షేమం మరియు పునరావాసం కోసం పని చేస్తోంది, వారి గుర్తించిన వ్యక్తిగత అవసరాలైన పెన్యూరీ గ్రాంట్, పిల్లల విద్యా మంజూరు వంటి వాటికి ఆర్థిక సహాయం అందించడం ద్వారా , అంత్యక్రియల మంజూరు, వైద్య మంజూరు మరియు అనాథ/వికలాంగ పిల్లలకు మంజూరు.

ఇటీవల, అనుభవజ్ఞులు/ఆశ్రితులకు వైద్య చికిత్స గ్రాంట్‌ను రూ. 30,000 నుండి రూ. 50,000 కు, వితంతువులకు వృత్తి శిక్షణ గ్రాంట్‌ను రూ. 20,000 నుండి రూ. 50,000 కు పెంచారు మరియు తీవ్రమైన వ్యాధుల గ్రాంట్‌ను రూ. 1.50 లక్షలకు పెంచారు, ఇది 1.25 లక్షలకు పెంచబడింది. ప్రక్రియ. ంఈఈఆ ఫండ్ నుండి సహాయం అందించబడుతుంది.

# జెడ్పీటీసీ పదవికి అనిల్ జాదవ్ రాజీనామా..

ఆదిలాబాద్, డిసెంబర్ 7:బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా నూతనంగా ఎన్నికైన అనిల్ జాదవ్ ఇవాళ ఆదిలాబాద్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను కలిసి నేరడిగొండ జెడ్పీటీసీ పదవికి రాజీనామా సమర్పించారు. కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి అనిల్ జాదవ్ తన జెడ్పీటీసీ పదవికి రాజీనామా లేఖను కలెక్టర్ కు అందజేశారు.

కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యే కు కలెక్టర్ అభినందనలు తెలిపారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఉన్న పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జోగు రామన్నను అనిల్ జాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి తన విజయానికి సహకరించిననీదుకు కృతజ్ఞతలు తెలుపుతూ శాలువా కప్పి రామన్నను సన్మానించారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వెంట ఇచ్చోడ ఎంపీపీ ప్రీతం రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కృష్ణారెడ్డి, గాడ్గే సుభాష్ పాటిల్ తదితరులు ఉన్నారు.

ఖాళీ అయిన రెండు జెడ్పీటీసీ స్థానాలు..


అనిల్ జాదవ్ జెడ్పీటీసీ పదవికి రాజీనామాతో ఆదిలాబాద్ జిల్లాలో రెండు జెడ్పీటీసీ పదవులు ఖాళీ అయ్యాయి. గతంలో కోవిడ్ సమయంలో ఆదిలాబాద్ జెడ్పీటీసీ, వైస్ చైర్మన్ ఆర్య రాజన్న మృతిచెందిన నేపథ్యంలో ఇప్పటివరకు ఈ ఖాళీ స్థానంలో ఎన్నిక జరగలేదు. ఖాళీగా ఉన్న ఈ రెండు స్థానాల్లో ఎన్నిక జరిగితే రాజకీయ సమీకరణలు మరోసారి వేడెక్కే అవకాశం ఉంది.

# వరద బాధితులకు నిత్యావసరాలు పంపిణీ చేసిన సీఎం స్టాలిన్

న్యూఢిల్లీ, డిసెంబర్ 7:మిగ్‌జాం తుఫాన్ తాకిడికి తమిళనాడు రాజధాని చెన్నై అతలాకుతలమైంది. భీకర గాలులు, కుండపోత వానతో చెన్నైలోని అనేక ప్రాంతాలు పూర్తిగా నీటమునిగాయి. నగరంలో కురిసిన భారీ వర్షాల ధాటికి జనజీవనం అస్తవ్యస్తమైంది. రోడ్లపైకి వరదనీరు రావటంతో కార్లు, ఇతర వాహనాలు కొట్టుకుపోయాయి.

తుఫాన్ ప్రభావంతో గత 2-3 రోజులుగా కురిసిన భారీ వర్షాలు బుధవారానికి తగ్గినప్పటికీ, నగరం ఇంకా వరద ముంపులోనే ఉంది. చాలా ప్రాంతాల్లో వరద నీరు ఇంకా తొలగిపోలేదు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రెండు రోజులుగా కరెంటు, ఆహారం, నీరు లేక అల్లాడుతున్నారు. ఈ నేపథ్యంలో నగరంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ పర్యటించారు. వరద సాయం కింద బాధితులకు నిత్యావసరాలను పంపిణీ చేశారు.

# మన సీతక్క క్రేజ్ వేరే లెవెలబ్బా..



ములుగు , డిసెంబర్ 7: (నేటినిజం ప్రతినిధి): ములుగు నుంచి హ్యాట్రిక్ విజయం సాధించిన సీతక్క ధనసూర్య అనసూయ కు రేవంత్ కేబినేట్ లో మంత్రి పదవి లభించింది.. ఈ నేపథ్యంలో సీతక్క ప్రమాణ స్వీకారం కోసం పోడియం వద్దకు వస్తున్న సందర్భంగా స్టేడియం మొత్తం కేరింతలతో మారుమోగింది. సీతక్క, సీతక్క అంటూ అభిమానులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మూడు నిమిషాల పాటు స్టేడియం మొత్తం సీతక్క నినాదాలు మారుమోగడంతో గవర్నర్ తో సహా సోనియా,రాహుల్,ప్రియాంకాలు ఆశ్చర్యంతో చూస్తూ నవ్వులు చిందిం చారు.. ఆ తర్వాత కాసేపు అందరి వంకా సాదరంగా నవ్వుతూ చూసిన సీతక్క.. గవర్నర్? పలకరింతతో ప్రమాణ పత్రం చదివారు.. ప్రమాణ స్వీకారం చేసి అనంతరం తిరిగి తన స్థానానికి వెళుతున్న నేపథ్యంలోనూ మళ్లీ నినాదాలు స్టేడియంలో మిన్నంటాయి ..

# మెసెంజర్ యాప్ గోప్యతలో కీలక అప్‌డేట్ వెల్లడించిన మెటా సీఈవో

న్యూఢిల్లీ, డిసెంబర్ 7: మెటా సీఈవో మార్క్ జుకర్‌బర్గ్ మెసెంజర్‌కు సంబంధించి కీలక అప్‌డేట్ ప్రకటించారు. ఫేస్‌బుక్ మెసేజెస్, మెసెంజర్ కాల్స్‌కు ఎండ్-టూ-ఎండ్ ఎన్‌క్రిప్టెడ్ భద్రతను డిఫాల్ట్‌గా కల్పిస్తున్నట్టు వెల్లడించారు. యూజర్ల ప్రైవసీలో కీలక అడుగుగా ఈ చర్యను మెటా చేపట్టింది.

తన సిబ్లింగ్ యాప్ వాట్సాప్‌కు అనుగుణంగా మెసెంజర్‌లోనూ ప్రైవసీ దిశగా మేజర్ అప్‌డేట్‌ను జుకర్‌బర్గ్ ప్రకటించారు. ఈ ప్రైవసీ ఆప్షన్‌తో మెటా లేదా థర్డ్ పార్టీ మెసేజ్‌ల కంటెంట్‌ను చూడటం కానీ, యాక్సెస్ చేయడం కానీ అసాధ్యం. 2016 నుంచి మెసెంజర్ యూజర్లకు ఎండ్-టూ-ఎండ్ ఎన్‌క్రిప్షన్‌ను ఆప్ట్ చేసుకునే వెసులుబాటు మెటా కల్పించగా ప్రస్తుతం ఈ అప్‌డేట్‌తో అన్ని వ్యక్తగత కాల్స్, మెసేజ్‌లకు డిఫాల్ట్ సెట్టింగ్ వర్తిస్తుంది.

ఈ అరుదైన ఘనతను సాధించిన టీంను ఫేస్‌బుక్ పోస్ట్‌లో అభినందించిన జుకర్‌బర్గ్ గోప్యతకు కంపెనీ ఇచ్చే ప్రాధాన్యతను ప్రస్తావించారు. మెసెంజర్ రీబిల్డింగ్‌లో మెటా ప్రస్థానాన్ని జుకర్‌బర్గ్ వివరించారు.

# ఢిల్లీలో వికాసిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యకలాపాలు



న్యూఢిల్లీ, డిసెంబర్ 7:వికాసిత్ భారత్ సంకల్ప్ యాత్ర పట్టణ ప్రచారాలు ఢిల్లీ మరియు ఇతర నగరాల్లో వివిధ ప్రదేశాలలో ఔట్రీచ్ కార్యకలాపాల ద్వారా అవగాహన పెంచడానికి మరియు కేంద్రం ప్రారంభించిన వివిధ సంక్షేమ కార్యక్రమాల సంతృప్తిని సాధించడానికి నిర్వహించబడుతున్నాయి. ఇప్పటి వరకు వికాసిత్ భారత్ ఎఇఅ వ్యాన్‌లు ఢిల్లీలోని వివిధ జిల్లాల్లో 85 ప్రదేశాలను సందర్శించి పీఎం స్వానిధి, ముద్రా లోన్స్, స్టాండ్ అప్ ఇండియా మరియు స్టార్ట్ అప్ ఇండియా, డిజిటల్ పేమెంట్స్ రెవల్యూషన్, పీఎం ఈబస్ సేవ, ఆయుష్మాన్ భారత్, పీఎం ఆవాస్ వంటి సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించాయి. (అర్బన్) ప్రధానమంత్రి ఉజ్వల యోజన ఇతరాలు.

సమాచార ఢ ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ అపూర్వ చంద్ర ఈరోజు దక్షిణ ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ ఎన్‌క్లేవ్‌లోని హుమాయుపూర్‌లో విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్రలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ పథకాల లబ్ధిదారులతో ఆయన విక్షిత్ భారత్ ప్రతిజ్ఞ చేయించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను ప్రజలకు చేరవేయడమే యాత్ర లక్ష్యమని కార్యదర్శి తెలిపారు. జనవరి నెలాఖరు నాటికి 2.60 లక్షల గ్రామ పంచాయతీలు, 3,600 పట్టణ స్థానిక సంస్థలను కవర్ చేసే ప్రచారంలో భాగంగా దేశవ్యాప్తంగా రెండు వేలకు పైగా వ్యాన్‌లు పనిచేస్తున్నాయని ఆయన చెప్పారు. ఈ ప్రచారంలో భాగంగా ప్రత్యేకంగా రూపొందించిన 5 ఎఇఅ (ఇన్ఫర్మేషన్, ఎడ్యుకేషన్, కమ్యూనికేషన్) వ్యాన్‌లు ఢిల్లీలోని 11 జిల్లాల్లో ప్రయాణిస్తున్నాయి, చివరికి 600 కంటే ఎక్కువ స్థానాలను కవర్ చేస్తున్నాయి.

పీఎం స్వనిధి క్యాంప్, హెల్త్ క్యాంప్, ఆయుష్మాన్ కార్డ్ క్యాంప్, ఆధార్ అప్‌డేషన్ క్యాంప్, పీఎం ఉజ్వల క్యాంప్ వంటి స్పాట్ సేవలు వికాసిత్ భారత్ ఈవెంట్ సైట్‌లలో నిర్వహించబడతాయి. అక్కడికక్కడే సేవలను పొందేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు, ముఖ్యంగా మహిళలు ఈ శిబిరాలను సందర్శిస్తున్నారు.

నవంబర్ 15న జార్ఖండ్‌లోని ఖుంటిలో జనజాతీయ గౌరవ్ దివస్ సందర్భంగా వికాసిత్ భారత్ సంకల్ప్ యాత్రను ప్రధాని నరేంద్ర మోదీ జెండా ఊపి ప్రారంభించారు. నవంబర్ 28న లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఢిల్లీ పట్టణ ప్రచారాన్ని ప్రారంభించారు.

# కాన్పూర్ విద్యార్థులతో ప్రీ-ఫెస్ట్ ఈవెంట్ ఆఫ్ ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్

న్యూఢిల్లీ, డిసెంబర్ 7:లక్నో ప్రీ-ఫెస్ట్ ఈవెంట్ ఆఫ్ ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ (ఎమోఈ 2023)ను ఎంతో ఉత్సాహంతో నిర్వహించింది, కేంద్రీయ విద్యాలయ, ఐఐటి కాన్పూర్, కాన్పూర్ (ఐఐటి కాన్పూర్) నుండి 100 మంది విద్యార్థులు మరియు 4 మంది అధ్యాపకుల బృందానికి ఆతిథ్యం ఇచ్చింది. ).

అమృత్‌కాల్‌లో పబ్లిక్ ఔట్రీచ్ ఆధ్వర్యంలో స్టూడెంట్-సైంటిస్ట్ కనెక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించబడింది. డిసెంబరు 6, 2023న జరిగిన ఈ ఈవెంట్, ప్రత్యేకంగా డ్రగ్ డిస్కవరీ అండ్ రీసెర్చ్ అనే ఉత్తేజకరమైన ఫీల్డ్‌పై దృష్టి సారించి, సైన్స్‌లో కెరీర్‌ను కొనసాగించేందుకు యువకులను ప్రేరేపించడం మరియు ప్రేరేపించడం లక్ష్యంగా పెట్టుకుంది.

CSIR-CDRI వద్ద జిగ్యాస నోడల్ అధికారి డాక్టర్ సంజీవ్ యాదవ్ విద్యార్థులకు స్వాగతం పలికారు మరియు IISF 2023లో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలు మరియు వారి సైన్స్ ప్రయాణంలో వాటి ప్రాముఖ్యత గురించి విలువైన అంతర్దృష్టులను అందించారు. 'సైన్స్ ఫర్ సొసైటీ' అనే థీమ్‌తో ప్రధానమంత్రి దృష్టితో ప్రారంభించబడిన IISF, IISF యొక్క ప్రాథమిక లక్ష్యం సైన్స్ అండ్ టెక్నాలజీలో భారతదేశం సాధించిన విజయాలను స్మరించుకోవడం, సైన్స్ ప్రపంచాన్ని అందరికీ అందుబాటులో ఉంచడం అని ఆయన నొక్కి చెప్పారు.

# న్యూ ఇయర్ సెలబ్రేషన్స్..ప్లాన్ చేస్తున్నారా..

హైదరాబాద్, డిసెంబర్ 7: నూతన సంవత్సర వేడుకలకు ఈవెంట్స్ నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని సైబరాబాద్ పోలీసు కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తెలిపారు. దరఖాస్తులను ఈ నెల 20లోపు కమిషనర్ కార్యాలయంలో సమర్పించాల్సిందిగా సూచించారు. ఈ నెల 31న నిర్వహించే నూతన సంవత్సర వేడుకల నిర్వాహకులు న్యూ ఇయర్ -2024 ఈవెంట్.. 'పర్మిషన్ అప్లికేషన్' పేరుతో ఉన్న దరఖాస్తులను సైబరాబాద్ పోలీసు వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

అన్ని వివరాలతో పూరించిన దరఖాస్తులను ఈ నెల 20వ తేదీలోగా గచ్చిబౌలిలోని సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ కార్యాలయం ఇన్‌వార్డ్‌లో సమర్పించాలని తెలిపారు. అనుమతి లేకుండా వేడుకలు నిర్వహిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని సీపీ హెచ్చరించారు.

# మైనారిటీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు

న్యూఢిల్లీ, డిసెంబర్ 7:నైపుణ్యాభివృద్ధి మరియు వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ, సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ, మంత్రిత్వ శాఖ యొక్క వివిధ పథకాల ద్వారా మైనారిటీలు, ముఖ్యంగా సమాజంలోని ఆర్థికంగా బలహీనమైన మరియు తక్కువ ప్రాధాన్యత కలిగిన వర్గాలతో సహా ప్రతి వర్గాల సంక్షేమం మరియు అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేసింది. జౌళి శాఖ, సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ మరియు గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ.

నోటిఫై చేయబడిన మైనారిటీ కమ్యూనిటీల సామాజిక-ఆర్థిక మరియు విద్యా సాధికారత కోసం మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రత్యేకంగా దేశవ్యాప్తంగా వివిధ స్కాలర్‌షిప్ పథకాలతో సహా పలు సంక్షేమ పథకాలను అమలు చేసింది.

నేషనల్ మైనారిటీ డెవలప్‌మెంట్ ఢ ఫైనాన్స్ కార్పొరేషన్ (NMDFC), మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిధిలోని PSU, మైనారిటీ కమ్యూనిటీలకు చెందిన విద్యార్థులకు ప్రత్యేకంగా తక్కువ వడ్డీ రేటుతో విదేశాలలో విద్య కోసం విద్యా రుణాన్ని అందిస్తుంది. పఢో పరదేశ్ పథకం కింద లబ్ధిదారులకు లభించే వడ్డీ రాయితీ ప్రయోజనాలు పరిమితంగా ఉన్నాయని మరియు ఇతర మంత్రిత్వ శాఖలు అమలు చేస్తున్న ఇతర సారూప్య పథకాలతో అతివ్యాప్తి చెందడం కూడా గమనించబడింది. సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ మరియు గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఇవి అర్హత కలిగిన మైనారిటీ కమ్యూనిటీ విద్యార్థులకు కూడా వర్తిస్తాయి. పైన పేర్కొన్న అతివ్యాప్తి, పరిమిత ప్రయోజనాలు మరియు తక్కువ వడ్డీ రేటుపై విద్యా రుణాలను పొందే సౌలభ్యం దృష్ట్యా, 2022-23 నుండి పఢో పరదేశ్ పథకాన్ని నిలిపివేయాలని నిర్ణయించారు. UGC మరియు CSIR యొక్క జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ (JRF ) పథకం మైనారిటీలతో సహా అన్ని సామాజిక వర్గాలు మరియు వర్గాల విద్యార్థుల కోసం తెరవబడిందని గమనించబడింది. ఇంకా, మైనారిటీ వర్గాల విద్యార్థులు సామాజిక న్యాయం ఢ సాధికారత మంత్రిత్వ శాఖ ద్వారా అమలు చేయబడిన షెడ్యూల్డ్ కులాలు మరియు MANF జాతీయ ఫెలోషిప్ పథకాలు మరియు గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ద్వారా అమలు చేయబడిన షెడ్యూల్డ్ తెగల కోసం జాతీయ ఫెలోషిప్ పథకం కింద కూడా కవర్ చేయబడతారు. పైన పేర్కొన్న స్కీమ్‌లలో అతివ్యాప్తి మరియు దుర్వినియోగం మరియు నకిలీ అవకాశాల దృష్ట్యా, 2022-23 నుండి ఓంఔఈ పథకాన్ని నిలిపివేయాలని నిర్ణయించబడింది. ప్రస్తుతం ఉన్న ఓంఔఈ సభ్యులు, ప్రస్తుత మార్గదర్శకాలకు అనుగుణంగా, వారి సంబంధిత పదవీకాలం ముగిసే వరకు ఫెలోషిప్‌లను అందుకోవడం కొనసాగుతుంది.

# కార్యకర్తల కుటుంబానికి అండగా బీఆర్ఎస్ పార్టీ : ఎమ్మెల్యే హరీశ్ రావు



డిసెంబర్ 7: బీఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తనుకంటికి రెప్పలా కాపడుకుంటుందని, వారి కుటుంబానికి అండగా ఉంటామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తహరీశ్‌రావు అన్నారు. గురువారం ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడుతూ నియోజకవర్గంలో 2017 నుంచి 2023 వరకు సభ్యత్వం పొందిన వారిలో 60 మందికి ఇన్సూరెన్స్ ద్వారా రూ.2 లక్షల చొప్పన చెకులు అందజేశామన్నారు. చిన్నకోడూరు మండలం లోని ఆనంతసాగర్ గ్రామానికి చెందిన మెట్ల పర్శరాములు ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతి చెందారు.

అదే విధంగా ఇబ్రహీంనగర్ గ్రామానికి చెందిన పొన్నాల మల్లేశం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వీరు ఇద్దరు బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం పొంది కార్యకర్తగా పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించారు. పార్టీ ఇన్సూరెన్స్ ద్వారా రూ.2 లక్షలు మంజూరు కాగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బాధిత కుటుంబాలకు చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఆయా మండలాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# జూన్ వరకూ వడ్డీరేట్లు ఇంతే.. ఆర్బీఐ నిర్ణయాలపై డచెస్ బ్యాంక్

న్యూఢిల్లీ, డిసెంబర్ 7: వచ్చే ఏడాది జూన్ వరకు వడ్డీరేట్లు యథాతథంగా కొనసాగే అవకాశాలు ఉన్నాయని ప్రముఖ గ్లోబల్ బ్రోకరేజీ సంస్థ డచెస్ బ్యాంక్ పేర్కొంది. బుధవారం ఆర్బీఐ ద్వైమాసిక ద్రవ్య పరపతి సమీక్ష (ఎంపీసీ) ప్రారంభమైన సంగతి తెలిసిందే. శుక్రవారం ఎంపీసీ సమావేశ నిర్ణయాలను ఆర్బీఐ వెల్లడించనున్నది. ఇప్పటికే కీలక వడ్డీరేట్లు గరిష్ట స్థాయికి చేరుకున్న నేపథ్యంలో మరో దఫా ఆర్బీఐ రెపోరేట్ పెంచక పోవచ్చు. అలాగని జూన్ వరకూ యథాతథంగా వడ్డీరేట్లు కొనసాగుతా యని భావిస్తున్నట్లు డచెస్ బ్యాంక్ పేర్కొంది. జూన్ తర్వాతే ఆర్బీఐ రెపోరేట్ తగ్గించే అవకాశాలు ఉన్నాయని తెలిపింది. గత ఫిబ్రవరిలో చివరి సారిగా ఆర్బీఐ వడ్డీరేట్లు పెంచడంతో రెపోరేట్ ఆల్ టైం గరిష్ట స్థాయి 6.5 శాతానికి చేరుకున్న సంగతి తెలిసిందే. దీనివల్ల స్వల్ప కాలిక రుణాలపై వడ్డీ రేట్లు 6.85-6.90 శాతంగా ఉన్నాయి.

2024లో రెపోరేట్‌లో 75 బేసిక్ పాయింట్లు, 2025 ప్రారంభంలో 25 బేసిక్ పాయింట్ల మేరకు కోత విధిస్తారని భావిస్తున్నామని డచెస్ బ్యాంక్ తెలిపింది. యూఎస్ ఫెడ్ రిజర్వ్ కూడా 2024 ఏప్రిల్ నుంచి కీలక వడ్డీరేట్లు తగ్గించనున్నట్లు తెలుస్తున్నది. 2025 నాటికి ఆర్బీఐ రెపోరేట్ 5.50 శాతానికి దిగి వస్తుందని భావిస్తున్నామని డచెస్ బ్యాంక్ వెల్లడించింది. అదీ కూడా యూఎస్ ఫెడ్ రిజర్వు నిర్ణయాలకు అనుగుణంగా ఆర్బీఐ నిర్ణయాలు తీసుకోనున్నది.

# భారత త్రివిధ దళాల సంక్షేమానికి చేయూతనందించాలి-జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్



సంగారెడ్డి, డిసెంబర్ 7 (నేటి నిజం ప్రతినిధి) దేశ రక్షణ కోసం, భారత ప్రజల సుఖశాంతుల కోసం తమ జీవితాలను త్యాగం చేస్తున్న భారత త్రివిధ దళాల సేవలు మరువలేనివని, వారి సంక్షేమానికి ప్రతి ఒక్కరూ చేయూతనందించాలని జిల్లా కలెక్టర్ శరత్ పిలుపునిచ్చారు.

గురువారం సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శరత్ తన వంతు విరాళాన్ని అందజేసారు.

దేశభద్రత లో భాగంగా శత్రువుల దాడులలో అమరులైన మాజీ సైనికులకు,మాజీ సైనిక వితంతువులకు, సైనికులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. దేశభద్రతలో భాగంగా తమ ప్రాణాలను సైతం ఖాతరు చేయకుండా, ప్రజలకు రక్షణ కవచంగా ఉంటున్నారని, వారి సేవలు మరువరానివని కొనియాడారు.

మరణించిన సైనిక కుటుంబాల సంక్షేమానికి మన వంతు బాధ్యతగా తోచిన సాయం అందించి ఆదుకోవాలన్నారు. విరాళాలు సేకరిస్తున్న ఎన్ సి సి విద్యార్థులను బాగా చదువుకొని ఉన్నతంగా ఎదగాలని ఉద్బోధించారు. అన్ని చేతులు కలిస్తే చిన్న సాయమే పెద్దదవుతుందని కలెక్టర్ అన్నారు.

కార్యక్రమంలో సైనిక సంక్షేమ శాఖ సిబ్బంది సరస్వతి, నాగేశ్వరరావు, సయ్యద్ సాయం,ఎన్ సి సి అధికారి కృష్ణ ప్రియ, మంజిత్ సింగ్ ,ఎన్ సి సి విద్యార్థులు,మాజీ సైనికులు దశరథ్, చంద్రసేనుడు, ఎన్సిసి విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# 1189 'ఒక స్టేషన్ ఒక ఉత్పత్తి' అవుట్‌లెట్‌లు 1083 స్టేషన్‌లలో పనిచేస్తాయి

న్యూఢిల్లీ, డిసెంబర్ 7:రైల్వే మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం యొక్క 'లోకల్ ఫర్ లోకల్' విజన్‌ను ప్రోత్సహించడం, స్థానిక/స్వదేశీ ఉత్పత్తులకు మార్కెట్‌ను అందించడం మరియు అట్టడుగు వర్గాలకు అదనపు ఆదాయ అవకాశాలను కల్పించడం వంటి లక్ష్యంతో "వన్ స్టేషన్ వన్ ప్రొడక్ట్'' (OSOP) పథకాన్ని ప్రారంభించింది. నమాజం. దేశంలోని రైల్వే స్టేషన్లలో విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక కళాకారులు, కుమ్మరులు, నేత కార్మికులు/చేనేత కార్మికులు, కళాకారులు మొదలైన వారికి జీవనోపాధి కోసం మెరుగైన అవకాశాలను అందించడం ఈ పథకం లక్ష్యం.

30.11.2023 నాటికి, 1083 స్టేషన్లలో 1189 OSOP అవుట్‌లెట్‌లు ప్రారంభించబడ్డాయి. ఈ OSOP అవుట్‌లెట్‌లు 184 మంది కళాకారులు, 630 మంది హస్తకళాకారులు, 147 మంది చేనేత కార్మికులు, 202 మంది వ్యవసాయ/అటవీ ఉత్పత్తి ఉత్పత్తిదారులు మొదలైన స్థానిక లబ్ధిదారులకు కేటాయించబడ్డాయి. 30.11.2023 నాటికి, 1083 స్టేషన్లలో మొత్తం 1189 OSOP అవుట్‌లెట్‌లు పనిచేస్తున్నాయి.

రైల్వే స్టేషన్లలో విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక కళాకారులు, కుమ్మరులు, నేత కార్మికులు/చేనేత కార్మికులు, కళాకారులు మొదలైన వారికి జీవనోపాధికి మెరుగైన అవకాశాలను అందించడం ఈ పథకం లక్ష్యం. ఇప్పటివరకు, మొత్తం 41,280 మంది ప్రత్యక్ష లబ్ధిదారులు OSOP పథకం కింద అందిస్తున్న అవకాశాలను పొందారు.

దేశవ్యాప్తంగా ఉన్న రైల్వే స్టేషన్లలో ణూఖ స్కీమ్ యొక్క కవరేజీని విస్తరించడానికి భారతీయ రైల్వేల నిరంతర ప్రయత్నం. 30.11.2023 నాటికి, 1189 OSOP అవుట్‌లెట్‌లు 1083 స్టేషన్‌లలో పనిచేస్తున్నాయి.

స్టేషన్ల అభివృద్ధి మరియు OSOP అవుట్‌లెట్ల సదుపాయంతో సహా ప్రయాణీకుల సౌకర్యాల సదుపాయం సాధారణంగా ప్లాన్ హెడ్ - 53 'కస్టమర్ సౌకర్యాలు' కింద నిధులు సమకూరుస్తుంది.

రైల్వేలు, కమ్యూనికేషన్లు మరియు ఎలక్ట్రానిక్ ష్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ ఈరోజు లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానంలో ఈ సమాచారాన్ని అందించారు.


తెలంగాణ భాషా,సాంస్కృతిక శాఖ సౌజన్యంతో

ఆహ్వానం

కణిక

(సాహిత్యం,సామజిక సేవ,విద్యారంగ వేదిక)
హైదరాబాద్

రవీంద్ర భారతి కాన్ఫరెన్స్ హాల్ లో 10-12-2023 ఉదయం 9:00 నుండి 1:00 వరకు

శ్రీమతి రమాదేవి కులకర్ణి దీర్ఘ కవిత
చెత్తబండి పుస్తకవిష్కరణ
కణిక ఆత్మీయ కలయిక

సభా కార్యక్రమం

సభాధ్యక్షులు:శ్రీ డా:నాళేశ్వరం శంకరం గారు
తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు,ప్రముఖ కవి

ముఖ్య అతిథి: శ్రీమతి ఐనంపూడి శ్రీలక్ష్మి గారు
అక్షరయాన్ వ్యవస్థాపక అధ్యక్షులు, చిత్రాబాణి డైరెక్టర్

విశిష్ట అతిథి:శ్రీ డా:ఏనుగు నరసింహా రెడ్డి గారు
ప్రముఖ కవి, విమర్శకులు

గౌరవ అతిథి: శ్రీ దాస్యం సేనాధిపతి గారు
ప్రముఖ కవి, విమర్శకులు

ప్రత్యేక అతిథి:శ్రీ బైసా దేవదాస్ గారు
నేటి నిజం ప్రధాన సంపాదకులు - సాహితీ బాద్షా పురస్కార ప్రదానం

మొదటి ప్రతి స్వీకర్త : కుమారి జయలక్ష్మి గారు
గాంధీ కింగ్ స్కాలర్షిప్ గ్రహీత, చెత్త ఏరుకునే అమ్మాయి

ఆహ్వానం/సభా నిర్వహణ
శ్రీ సారం ప్రవీణ్ కుమార్ గారు (కళాశ్రీ)
శ్రీమతి సత్య నీలిమ గారు

మీ
రమాదేవి కులకర్ణి
మరియు
కణిక కుటుంబం

పుస్తకాలను ఊరికే ఇవ్వద్దు, తీసుకోవద్దు. కవిని గౌరవిద్దాము అన్నది నా నినాదం.
నచ్చితే దయచేసి పాటించగలరని మనవి.


# ముగ్గురు మొనగాళ్లకు శుభాకాంక్షలు తెలిపిన పరికపల్లి



ఖమ్మం, డిసెంబర్ 7:(నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఎనుముల రేవంత్ రెడ్డికి, వారి మంత్రివర్గ సహచరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నేత పెద్దమునగాల గ్రామ సర్పంచ్ పరికపల్లి శ్రీనివాస్. మంత్రి వర్గంలో ఉప ముఖ్యమంత్రిగా మల్లు భట్టి విక్రమార్క, అలాగే మంత్రులుగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం జిల్లా నుండి ప్రాతినిధ్యం పొందడం సంతోషకరమైన విషయం. వారికి నా తరపున హృదయ పూర్వక హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకుంటూ ఈ జిల్లా సమగ్ర అభివృద్ధికి ముగ్గురు మంత్రులు కృషి చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

# ఒడిశా, జార్ఖండ్ రాష్ట్రాల్లో బౌద్ డిస్టిల్లరీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీపై ఐటి దాడులు

## - భారీ మొత్తంలో నగదును సీజ్...50 కోట్ల కరెన్సీ కౌంటింగ్ పూర్తి.మొరైంచిన మిషన్స్

న్యూఢిల్లీ డిసెంబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఒడిశా, జార్ఖండ్ రాష్ట్రాల్లో ఉన్న బౌద్ డిస్టిల్లరీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీపై ఆదాయపన్ను శాఖ తనిఖీలు చేసింది. ఆ కంపెనీ డిస్టిల్లరీల నుంచి ఒడిశా, జార్ఖండ్ రాష్ట్రాల్లో ఉన్న బౌద్ డిస్టిల్లరీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీపై ఆదాయపన్ను శాఖ తనిఖీలు చేసింది. ఆ కంపెనీ డిస్టిల్లరీల నుంచి భారీ మొత్తంలో నగదును సీజ్ చేశారు. ఒడిశాలోని బొలన్‌గిరి, సంబల్‌పూర్‌తో పాటు జార్ఖండ్‌లోని రాంచీ, లోహర్‌దాగా లో ఉన్న కంపెనీలపై రెయిడ్ జరిగింది. అయితే అక్కడ ఆఫీసుల నుంచి గుట్టల కొద్దీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం ఆదాయపన్ను శాఖ అధికారులు ఆ నోట్ల కట్టలను లెక్కిస్తున్నారు. ఇప్పటి వరకు 50 కోట్ల కరెన్సీ కౌంటింగ్ పూర్తి అయ్యింది. కరెన్సీ కట్టలు ఎక్కువగా ఉన్న కారణంగా.. మెషీన్లు పనిచేయడం లేదని, ఆ మొత్తాన్ని లెక్కించేందుకు మరింత సమయం పట్టే అవకాశాలు ఉన్నట్లు ఆదాయపన్నుశాఖ తెలిపింది.చేశారు. ఒడిశాలోని బొలన్‌గిరి, సంబల్‌పూర్‌తో పాటు జార్ఖండ్‌లోని రాంచీ, లోహర్‌దాగా లో ఉన్న కంపెనీలపై రెయిడ్ జరిగింది. అయితే అక్కడ ఆఫీసుల నుంచి గుట్టల కొద్దీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం ఆదాయపన్ను శాఖ అధికారులు ఆ నోట్ల కట్టలను లెక్కిస్తున్నారు. ఇప్పటి వరకు 50 కోట్ల కరెన్సీ కౌంటింగ్ పూర్తి అయ్యింది. కరెన్సీ కట్టలు ఎక్కువగా ఉన్న కారణంగా.. మెషీన్లు పనిచేయడం లేదని, ఆ మొత్తాన్ని లెక్కించేందుకు మరింత సమయం పట్టే అవకాశాలు ఉన్నట్లు ఆదాయపన్నుశాఖ తెలిపింది.

